# తానా పత్రిక

Telugu Association of North America

❖ Volume - 30 ❖ Issue - 8 ❖ June 2023

సంస్కృతి మన వరం - సేవ మన బలం

## TANA CONFERENCE

PHILADELPHIA, JULY 7-9, 2023

# We congratulate

# TANA

## on it's
## Successful completion of
# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

***Chowdary 'Charlie' Yalamanchili, President***

**www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com**
**(281) 444-1585 Phone • (832) 415-0333 Fax**
**4420 Cypress Creek Parkway • Houston, TX 77068**

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-30 Issue-8
June 2023

*

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com

*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA




ముఖచిత్రం
23వ తానా మహాసభల లోగో



విద్యార్థినికి సైకిల్ పంపిణీ
22

23rd TANA Conference
Chess Tourament
24





వంశీ-ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి
లేడీస్ టైలర్- 2
32

## ఇంకా...

Editorial ... 05
TANA President's Message ... 06
TANA Executive Committee ... 10
TANA Regional Coordinators ... 11
TANA Board of Directors ... 12
TANA Foundation ... 13
TANA Foundation Donation Form ... 20

కథ -
ఇంద్రధనుస్సు రంగుల చీర
- ఆరుద్ర ... 50

ఎన్టీఆర్... బిహైండ్ ది స్క్రీన్
- శ్రీ అట్లూరి & జలపతి ... 69



## సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, అందరికీ 'ఫాదర్స్ డే' శుభాకాంక్షలు!

అమ్మ సంగీతం అయితే, నాన్న సాహిత్యం.

ప్రతి మనిషీ కేవలం స్వరాలతోనే పాట పాడుకోగలరు. ఒక పాట విరియాలంటే సంగీతానికి సాహిత్యం చేరువవ్వాలి.

అప్పుడే ఆ రాగం ఎడల అనురాగం వెల్లివిరుస్తుంది. బ్రతుకు పాటకి రెండూ అవసరం.

వేగం పెరిగిన జీవితాల్లో 'ఫాదర్స్ డే' వంటివి అవసరం. ఒక స్పర్శా, ఒక ఆలింగనమే చాలు. ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

ఎత్తు ఎదగడమే కాదు; హత్తుకునే గుణం కూడా అవసరం- ఈ వేగభరితమైన జీవితాల్లో.

*

జులై 7, 8, 9 తేదీల్లో ఫిలడెల్ఫియాలో తానా మహాసభలు జరుగనున్నాయి. కోవిడ్ కారణంగా 2021లో జరగాల్సిన తానా మహాసభలు జరగలేదు. రెండేళ్లు ఆలస్యంగా జరుగుతున్న సభలు ఇవి.

సాంస్కృతిక కార్యక్రమాలు, రాజకీయ చర్చలు, సాహిత్య కార్యక్రమాలు, సినీ సంగీత విభావరులు ఈ మహాసభల్లో మిమ్మల్ని ఎంతగానో అలరిస్తాయి. మీరంతా కుటుంబసమేతంగా ఈ సభల్లో పాల్గొని, ఆనందిస్తారని ఆశిస్తున్నాను.

సాహిత్యానికి తానా పెద్ద పీట వేస్తుంది. జులై తానా మహాసభల్లో సాహిత్య విభాగంలో అనేక కార్యక్రమాలు ఉంటాయి.

రెండు తెలుగు రాష్ట్రాల రచయితలు, అమెరికాలోని రచయితలు తానా మహాసభల సాహిత్య సమావేశాల్లో పాల్గొంటారు.

సాహితీప్రియులంతా తప్పక విచ్చేయండి...

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

## President's Message



**ANJAIAH CHOWDARY LAVU**
***President - 2021-23***

తానాపత్రిక కార్యవర్గానికీ, సభ్యులకీ, కార్యకర్తలకీ అందరికీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు!

జూలై 7, 8, 9 తేదీల్లో 23వ తానా మహాసభలు కన్వీనర్ రవి పొట్లూరి ఆధ్వర్యంలో ఫిలడెల్ఫియాలో  జరగనున్నాయి.

ఈ సభలు దిగ్విజయంగా జరపాలని పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నాము. తెలుగు రాష్ట్రాల నుండి అనేకమంది ప్రముఖులు విచ్చేయనున్నారు. అద్భుతమైన కార్యక్రమాలు తీర్చిదిద్దుతున్నాము.

మీరు, మీ కుటుంబ సమేతంగా ఈ సభల్లో పాల్గొనాలని నా విన్నపం.

తానా మాదీ, మీదీ - మనందరిదీ! అదే దృక్పథంతో ఎన్నో సేవా కార్యక్రమాలు ఇటు అమెరికాలోనూ, అటు తెలుగు రాష్ట్రాల్లోనూ జరుపుతున్నాము. తెలుగుజాతి సంస్కృతిని పదిలంగా కాపాడుకుంటూ ఎన్నో విన్నూత్నమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము.

మీరందరూ తానా సభలకి తప్పకుండా విచ్చేయాలని మరోసారి విన్నవించు కుంటున్నాను.

ఈ నెలతో తానా అధ్యక్షుడిగా నా పదవీకాలం ముగుస్తుంది.

ఈ రెండేళ్లలో అనేక వినూత్నమైన సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ రెండేళ్లు నాతో పాటు నిలిచిన కార్యవర్గానికీ, సభ్యులకీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.

తానా అధ్యక్షుడిగా నాకు ఎన్నో గొప్ప జ్ఞాపకాలు వున్నాయి.

ఎన్నో సేవా కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొన్నాను. ఈ ఆనందం, అనుభూతి మరవలేనివి.

అందరికీ మరోసారి ధన్యవాదాలు చెప్పుకుంటూ శలవు కోరుతున్నాను.

తానా అధ్యక్షుడిగా కాకపోయినా మీకు సదా అందుబాటులో ఉంటాను.

తానా సంస్థ ఒక కుటుంబంలా పనిచేస్తుంది. తెలుగు వారందరికీ ఇందులో భాగస్వామ్యం ఉంటుంది.

అందరికీ మరోసారి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతూ...

మీ

అంజయ్య చౌదరి లావు


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
ANJAIAH CHOWDARY LAVU
President
RAVI POTLURI
Conference Coordinator
౨౩వ
తానా
మహాసభలు
JULY 7 - 9, 2023
పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్,
ఫిలడెల్ఫియా
www.tanaconference.org


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
23RD TANA CONFERENCE
PENNSYLVANIA CONVENTION CENTER, PHILADELPHIA
ANJAIAH CHOWDARY LAVU
President
RAVI POTLURI
Conference Coordinator
౨౩వ తానా మహాసభలు
JULY 7 - 9, 2023
THE LEGEND
NANDAMURI BALAKRISHNA
PADMA VIBHUSHAN
DR. ILAIYARAAJA
ROCKSTAR
DEVI SRI PRASAD
PADMA BHUSHAN
DR. K. S. CHITHRA
THREE DAYS OF MUSICAL EXTRAVAGANZA
EARLY BIRD REGISTRATIONS NOW OPEN
REGISTER BEFORE JUNE 9TH TO AVAIL DISCOUNTED PRICES
BEAUTY CONTESTS AND FASHION SHOWS - ENGAGING BREAKOUT SESSIONS AND INFORMATIVE PANEL DISCUSSIONS ON A WIDE RANGE OF TOPICS, INCLUDING LITERATURE, SPIRITUALITY, YOUTH ISSUES, WOMEN'S ISSUES, AND CME BUSINESS FORUMS.
https://tanaconference.org/register-now-details.html
SPONSORS
SHOORA EB5
www.shooraeb5.com
people MEDIA FACTORY
LAVI REALTY GROUP
FOUR OAKS INSURANCE GROUP
AUTO • HOME • COMMERCIAL • HEALTH
abundense
MOVERS.Com
For All Your Moving Needs
Vadilal
The best part of everyday
VITEL GLOBAL
SMART INVESTMENT GROUP
www.tanaconference.org

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*



**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*



**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Tagore Mallineni**
*Media Coordinator*




**Srinivas Kukatla**
*Event Coordinator*




**Srinivas Yalavarthy**
*Membership Benefits Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*



**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*



**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Nagamalleswara Panchumarthi**
*Appalachian*



**Srinivas Vuyyuru**
*Capital*



**Sateesh Kommana**
*DFW*



**Sunil Koganti**
*Mid-Atlantic*



**Hanumantha Cherukuri**
*Midwest*



**Pradeep Kumar Gaddam**
*New England*



**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*



**Srinivas Gogineni**
*North*




**Sai Bollineni**
*North Central*



**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*



**Ravichandra Vadlamudi**
*Ohio Valley*




**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*



**Kishore Yarlagadda**
*South Central*




**Ratna Prasad Gummadi**
*South West*




**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023

TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*




**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*




**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*


**Sasikanth Vallepalli**
*Secretary*


**Srikanth Polavarapu**
*Treasurer*


**Ramakanth Koya**
*Trustee*


**Ravi Samineni**
*Trustee*


**Viswanath Nayunipati**
*Trustee*


**Suresh Puttagunta**
*Trustee*


**Srinivas Chand Gorrepati**
*Trustee*


**Kiran Gogineni**
*Trustee - Non Donor*


**Purushotham C Gude**
*Trustee - Non Donor*


**Vinay Maddineni**
*Trustee - Non Donor*


**Srinivas Oruganti**
*Trustee - Non Donor*


**Sumanth Ramsetti**
*Trustee*


**Vidyadhar Garapati**
*Trustee - Donor*


**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# 23RD TANA CONFERENCE

**JULY 7 - 9, 2023**

**PENNSYLVANIA CONVENTION CENTER, PHILADELPHIA**

**ANJAIAH CHOWDARY LAVU**
President

**RAVI POTLURI**
Conference Coordinator

# Banquet COMMITTEE

**SATISH CHUNDRU**
BANQUET CHAIR
717-418-8324

**RAJU GUNDALA:** 717-979-7143
CO-CHAIR

**PRASAD KUNARAPU:** 484-868-0741
CO-CHAIR

## COMMITTEE MEMBERS

RAMANA DUGGIREDDY
VENKATA SUBBARAO MUPPA
VINOD KUMAR RACHAKUNTA
RAVI TEJA GARIMELLA

KALPANA GOTTIPATI
LAKSHMI MOPARTHI
RANJANI THUNGA
SRAVANI ACHUTA

SHIVANI TANA
RAVITEJA MARINENI
SRINIVAS KAKARLA
RAMAKRISHNA CHOWDARY ALLU


SPONSORS

SHOORA EB5 www.shooraeb5.com
people MEDIA FACTORY
LOVI REALTY GROUP
FOUR OAKS INSURANCE GROUP
abundense
MOVERS.Com For All Your Moving Needs
Vadilal Quick Treat
VITEL GLOBAL
Quality Matrix Group
AVIGNA
SMART INVESTMENT GROUP


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
TANA CONFERENCE
PHILADELPHIA, JULY 7-9, 2023
23RD TANA CONFERENCE
WELCOMES
ANJAIAH CHOWDARY LAVU
President
RAVI POTLURI
Conference Coordinator
LEGEND
NANDAMURI BALAKRISHNA
JULY 7 - 9, 2023
PENNSYLVANIA CONVENTION CENTER, PHILADELPHIA, USA
www.tanaconference.org | info@tanaconference.org


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
23RD TANA CONFERENCE
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
TANA CONFERENCE
PHILADELPHIA, JULY 7-9, 2023
ANJAIAH CHOWDARY LAVU
President
RAVI POTLURI
Conference Coordinator
JULY 7 - 9, 2023
PENNSYLVANIA CONVENTION CENTER, PHILADELPHIA
SPONSORS
SHOORA EB5
www.shooraeb5.com
people MEDIA FACTORY
LOVI REALTY GROUP
FOUR OAKS INSURANCE GROUP
AUTO - HOME - COMMERCIAL - HEALTH
abundense
MOVERS.Com
For All Your Moving Needs
Vadilal Quick Treat
VITEL GLOBAL
Quality Matrix Group
SMART INVESTMENT GROUP
www.tanaconference.org | info@tanaconference.org

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# 23RD TANA CONFERENCE

JULY 7 - 9, 2023

PENNSYLVANIA CONVENTION CENTER, PHILADELPHIA

**ANJAIAH CHOWDARY LAVU**
President

**RAVI POTLURI**
Conference Coordinator

## WAYS TO DONATE

### Check

**Make Checks Payable to: TANA**

Mailing address - TANA, 2570 Manor Creek Ct, Cumming GA 30041

Mailing Address: TANA, PO BOX 26893 Collegeville, PA 19426

### Deposit:

Telugu Association of North America
Bank: PNC
A/C #: 5540349222

### Wire Transfer

Telugu Association of North America
Bank: PNC
Domestic Routing Number: 043000096
Account Number: 5540349222

### Via ACH

Telugu Association of North America
26233 TAFT RD
NOVI MI, 48374 - 1902

### Online:

https://tanaconference.org/donation.html

SPONSORS

abundense · FOUR OAKS INSURANCE GROUP · LOVI · OTIS · SHOORA EB5

www.tanaconference.org | info@tanaconference.org

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

# 23RD TANA CONFERENCE

*Venue*

# PENNSYLVANIA CONVENTION CENTER, PHILADELPHIA

## JULY 7 - 9, 2023

**ANJAIAH CHOWDARY LAVU**
President

**RAVI POTLURI**
Conference Coordinator






ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

# 23RD TANA CONFERENCE

**JULY 7 - 9, 2023**


**PENNSYLVANIA CONVENTION CENTER, PHILADELPHIA**

**ANJAIAH CHOWDARY LAVU**
President

**RAVI POTLURI**
Conference Coordinator

**July 9th, 2023**





**Padma Vibhushan Maestro**

# ILAIYARAAJA

## LIVE CONCERT

**SPONSORS**

SHOORA EB5 www.shooraeb5.com · people MEDIA FACTORY · LOVI REALTY GROUP · FOUR OAKS INSURANCE GROUP · abundense · OTIS · MOVERS.Com · Vadilal · VITEL GLOBAL

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________ Phone:__________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ____________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: __________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ______________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA




# TELEHEALTH PLATFORM

## BY BOARD CERTIFIED EXPERT DOCTORS

**CONNECTING PATIENTS WITH DOCTORS ANYWHERE IN THE WORLD**

**EVERY SUNDAY**
**9:00 AM to 11 AM EST || 7:30 PM to 9:30 PM IST**



### Services Available:

- Family Medicine
- Internal Medicine
- Cardiology
- Orthopedics
- Pediatrics
- Psychologist
- Critical Care / Neurocritical Care / Sleep Medicine



Register yourself and join the Zoom call to get advice from expert doctors from USA, UK, INDIA etc.

**Registration Link:**
**www.eglobaldoctors.com**


eGlobalDoctors
Care for better life



## ANJAIAH CHOWDARY LAVU, President

| RAJA KASUKARTHI<br>Community Services Coordinator | BHARATH MADDINENI<br>Joint Treasurer | HITESH VADLAMUDI<br>International Coordinator |
|---|---|---|
| VENKAT MEESALA<br>SouthEast Regional Coordinator | SASHIDHAR JASTY<br>TANA Cares Chair | NAGESH DODDAKA<br>Visitor Insurance & Medical Services Chair |

# తానా ఫౌండేషన్ ఆదరణ



## విద్యార్థినికి సైకిల్ పంపిణీ

గుంటూరుకి చెందిన షేక్ సబీర ఇంటర్ విద్యార్థిని. కాలేజీకి వెళ్లి రావడం కోసం ఆమె కోరిక మేరకు దాత నరేంద్ర శ్రీనివాస్ తానా ఫౌండేషన్ ఆదరణ ద్వారా ఆమెకు సైకిల్‌ను అందించారు. దీనికి సహకరించిన రామ్ చౌదరి ఉప్పుటూరి, ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేని, ఫౌండేషన్ ఛైర్మెన్ వెంకటరమణ యార్లగడ్డ, దాత నరేంద్ర శ్రీనివాస్ లకు, షేక్ సబీర ధన్యవాదములు తెలియచేసారు.


(జ్యోతిష్యరత్న)
శ్రీధర్ గురూజీ గారు

JMR

సెల్ : (+91)83281 86500
(+91)76618 40946



జ్యోతిష్యాలయం
(Astrologer)



విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్ళి, వ్యాపారం, వ్యవసాయం, రియల్ ఎస్టేట్, రాజకీయం, కోర్టు సమస్యలు, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, సంతానం లేకపోవడం, మనశ్శాంతి, లక్ష్మి శాంతి, విడాకులు, శత్రుభయం, భార్య భర్తల మధ్య గొడవలు రావడం, నమ్మిన వ్యక్తులు దూరం కావడం లేదా మోసం చేయడం.

ఎటువంటి సమస్యలకైన 100 % పరిష్కారం చేయబడును.

WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



## HEALTH INSURANCE FOR IT COMPANIES

## BUSINESS INSURANCE

## VISITORS INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

**TECH INSURANCE AGENCY**
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

## *Celebrating the Resounding Success of the*

# 23rd TANA Conference Chess Tournament!

TANA is thrilled to extend our heartfelt gratitude and share the resounding success of the recently concluded TANA 2023 Chess Tournament as part of the 23rd TANA Conference! The event surpassed all expectations, leaving us inspired, enthralled, and truly amazed by the talent and dedication displayed by each participant. Thanks to TANA President Mr. Anjaiah Chowdary Lavu, 23rd TANA Conference Coordinator Mr. Ravi Potluri, and Conference Secretary Mr.Satish Tummala for supporting the tournament.

We would like to express our gratitude to the dedicated team of volunteers and arbiters who worked tirelessly behind the scenes to ensure the seamless execution of the tournament. Special thanks to Phani Kantheti, Nayudamma Yalavarthi, Sunil Koganti,










and tournament director Joshua Anderson for the smooth execution of the tournament. Additionally, would like to extend special recognition to the dedicated Mid-Atlantic team of volunteers for their invaluable assistance in ensuring the successful completion of the tournament.

Thank you for your invaluable participation and support.



## *Top 3 final standings in each section*

***K-6 Unrated Section***

1st Prize- Ishaan Veeram
2nd Prize- Pranav Kantheti
3rd Prize- Vilohit Kodakandla

***K-12 Unrated Section***

1st Prize- Shrenik Pilli
2nd Prize- Akshaj Gilla
3rd Prize- Siddharth Gupta

***Under 400 Rated Section***

1st Prize- Premsai Nallapareddygari
2nd Prize- Siddharth Yellishetty
3rd Prize- Nanda Melam

***Under 800 Rated Section***

1st Prize- Rithik Rao
2nd Prize- Ashrith Prasad Maringanti
3rd Prize- Viraaj Jairath

***Open Rated Section***

1st Prize- Joseph J, Jr. Mucerino
2nd Prize- Pallavi Rajeev
3rd Prize- Mohit Anirudh Prasad Maringanti



ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# 23RD TANA CONFERENCE

JULY 7TH - 9TH, 2023

PENNSYLVANIA CONVENTION CENTER, PHILADELPHIA

## DHIMTANA 2023 NATIONAL TEAM



MALATHI NAGABHIRAVA
CHAIR



SRILAKSHMI KULAKARNI
CO-CHAIR



SOHINI AYINALA
CO-CHAIR



POOLANI JASTI
COMMITTEE MEMBER



PALLAVI DOPPALAPUDI
COMMITTEE MEMBER



AARTHIKA ANNE
COMMITTEE MEMBER



PRIYANKA GADDAM
COMMITTEE MEMBER

Dhimtana2023@gmail.com | 678 665 4639

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# 23RD TANA CONFERENCE

JULY 7 - 9, 2023

PENNSYLVANIA CONVENTION CENTER, PHILADELPHIA

ANJAIAH CHOWDARY LAVU
President

RAVI POTLURI
Conference Coordinator



## SHRAVAN KUMAR

# FASHION SHOW

23RD TANA CONFERENCE CULTURAL TEAM IS CURRENTLY LOOKING FOR YOUNG MEN & WOMEN BETWEEN THE AGES OF 18-25 WHO ARE PASSIONATE ABOUT FASHION AND INTERESTED IN PARTICIPATING IN THE TANA CONFERENCE FASHION SHOW BY DESIGNER SHRAVAN KUMAR.

TO PROCEED WITH THE SELECTION PROCESS, PLEASE SUBMIT YOUR PROFILE AT HTTP://WWW.TANACONFERENCE.ORG/FASHIONSHOW

For additional information, please reach us at cultural@tanaconference.org

SPONSORS


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
23RD TANA CONFERENCE
JULY 7 - 9, 2023
PENNSYLVANIA CONVENTION CENTER, PHILADELPHIA
ANJAIAH CHOWDARY LAVU
President
RAVI POTLURI
Conference Coordinator
ధీం-తానా
2023
DHIMTANA
CULTURAL PROGRAMS
YOUTH PROGRAMS
BUSINESS SEMINAR
MATRIMONIAL
23వ తానా
మహా సభలకు
సాదర స్వాగతం
SPIRITUAL
LITERARY
SPORTS
CME
VENDOR EXHIBITS
SPONSORS
FOUR OAKS INSURANCE GROUP
OTIS
SHOORA EB5
MEDIA PARTNERS
ABN
mana INTERNATIONAL
TV5 NEWS
YUPPTV
www.TANACONFERENCE.org | info@TANACONFERENCE.org


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
23RD TANA CONFERENCE
ANJAIAH CHOWDARY LAVU
President
JULY 7 - 9, 2023
PENNSYLVANIA CONVENTION CENTER, PHILADELPHIA
RAVI POTLURI
Conference Coordinator
విశిష్టఅతిథులు
చేంబోలు పద్మావతి
చేంబోలు శ్రీరామ శాస్త్రి
చేంబోలు సాయి వెంకట యోగీశ్వర శర్మ
జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు
డా॥ ప్రసాద్ తోటకూర
సిరివెన్నెల స్మృతిలో...
కిరణ్ ప్రభ
జీడిగుంట విజయ సారధి
డా॥ కొండా వెంకట్
డా॥ ఇండ్ల రామసుబ్బారెడ్డి
చిగురుమళ్ల శ్రీనివాస్
సిరివెన్నెల సమగ్రసాహిత్యం - సినిమాపాటలు (4 సంపుటాలు)
మరియు సినిమాయేతర సాహిత్యం (2 సంపుటాలు) ఆవిష్కరణ
సిరివెన్నెల సాహితీ సమాలోచన
శనివారము, జూలై 8వ తేది, 3 గం॥ నుండి 5 గం॥ వరకు
పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారు సృష్టించిన సాహిత్యంపై లోతైన విశ్లేషణ
సభాధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర
తానా పూర్వాధ్యక్షులు, తానా ప్రపంచసాహిత్యవేదిక నిర్వాహకులు
SPONSORS
SHOORA EB5
www.shooraeb5.com
people MEDIA FACTORY
LOVI REALTY GROUP
FOUR OAKS INSURANCE GROUP
AUTO • HOME • COMMERCIAL • HEALTH
abundense
MOVERS.Com
For All Your Moving Needs
Vadilal Quick Treat
VITEL GLOBAL
Quality Matrix Group
SMART INVESTMENT GROUP


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
23RD TANA CONFERENCE
JULY 7 - 9, 2023
ANJAIAH CHOWDARY LAVU
President
RAVI POTLURI
Conference Coordinator
SUMA KANAKALA
SREELEELA
DR. K. S. CHITHRA
DIMPLE HAYATHI
SIRISHA BANDLA
'తానా' రమణులు
SUNITHA
ANASUYA
KOUSALYA
LAYA
GEETA MADHURI
SUREKHA VANI
SWETHA MOHAN
SEETHAKKA
PARITALA SUNEETHA
GOWRU CHARITHA
GOUTHU SIRISHA
TANGIRLA SOWMYA
BHARATEEYAM SATYAVANI
ANANDHI
BHAVYASRI
SUMANGALI
INDRAVATHI CHAUHAN
MOUNIMA CH
RITA
SAILAJA ADLURU CHAIR 610-812-7142
PENNSYLVANIA CONVENTION CENTER, PHILADELPHIA, USA

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# 23RD TANA CONFERENCE

**JULY 7 - 9, 2023**

PENNSYLVANIA CONVENTION CENTER, PHILADELPHIA

ANJAIAH CHOWDARY LAVU
President

RAVI POTLURI
Conference Coordinator

## YOUTH CONVENTION

### FRIDAY JULY 7TH

### BANQUET & CAPRICIO CONCERT (FEATURING SUMANGALY)

A KICK-OFF SOCIAL WITH FELLOW YOUTH, FOLLOWED BY A CONCERT BY THE #1 TELUGU BAND IN INDIA



SREELEELA



CAPRICIO



NIKHIL SIDDHARTHA

### SATURDAY JULY 8TH

- **CELEBRITY Q&A**
  Q&A: MEET YOUR FAVORITE CELEBRITIES & LEARN ABOUT THEIR JOURNEYS. YOU MIGHT EVEN GET A SIGNED GIFT...
- **TELUGU TANGO**
  COME TEAR-UP THE DANCE FLOOR WITH DJ RAKESH AND ROCK YOUR HEART OUT TO YOUR FAVORITE TELUGU BANGERS!



DJ RAKESH

### SUNDAY JULY 9TH

- **SAFFRON SUNRISE: A TELUGU SOIRÉE**
  A RELAXING BRUNCH WITH AN OPEN MIC, TELUGU TRIVIA, DELICIOUS FOOD, AND A CHANCE FOR INSTA-WORTHY PICTURES!
- **CAREER FAIR, COFFEE CHATS, AND Q&A**
  CONNECT WITH INDUSTRY PROFESSIONALS AND PEERS TO GAIN INSIGHT ON NAVIGATING COLLEGE OR ESTABLISHING YOUR CAREER!

Youth section registration is In live now: https://tanaconference.org/event-registration.html

APARNA VAGVALA
CO-CHAIR

MANISH POLAVARAPU
CHAIR

ROHIT GEEREDDY
CO-CHAIR

LAVANYA ANDE
EVENT LEAD

CHINMAYI MUNGARA
EVENT LEAD

TARIKA YELLAULA
EVENT LEAD




తోలతెలవారుతుండగా బయల్దేరిన హరీ, నేనూ ఆ కారు అద్దాల్లోంచి బయటికి చూస్తున్నాం. కాలవకి అటుపక్క, ఏటిగట్టువారనున్న జమ్మిచెట్టు కింద కాపురం ఉంటున్న వాళ్ల ఆడమనిషి అప్పుడే అన్నం వండేస్తుంటే ఇటుపక్కనించొస్తున్న మేకలమంద ఆళ్లని మూసేస్తా వెళ్తుంది.

ముందుకెళ్తున్న మా కారు దాటేక జంక్షన్నించి కుడిపక్కకి తిరుగుతుంటే రావులు పాకహోటలు బయట ఆ పొయ్యిమీద మూకిట్లో వేగుతున్న పెసర పొణుకుల్ని అపకతో దేవి సొట్టలు పడ్డ సీనండిపళ్లెంలో వేస్తున్నాడు. పొలంగట్టు మీద మేస్తున్న ఎర్రెద్దు మీద వాలిన నల్లకాకి వస్తున్న ఆ అరటిగెల సైకిలోడ్ని చూసి తెగ అరుస్తుంది. ఆ తాటిపాక ఊరు దాటేసిన మా కారు ఎడంపక్కకి తిరుగుతుంటే ఎదురొస్తున్న ఆ గూడుబండి నిండా బోల్డు సామాన్లు. ఏదో కూలిపని చేసుకునే కుటుంబం ఊరు మారుతుందనుకుంటాను. ఆ బండిమీద కూర్చున్నోడే కాకుండా దాని ముందు సైకిలు నడిపిస్తున్న గళ్లచొక్కా కుర్రోడు ఎద్దుల్ని ఒకటే అదిలిస్తున్నాడు.

వాళ్లు పెంచుకుంటున్న రెండు మేకలూ, ఎర్ర కుక్కా బండి వెనకాలే నడుస్తూ మధ్యమధ్యలో కిందికి దూరుతున్నాయి.

చెరువు దాటేసిన కారు ఆ బోళ్ల నర్సిమ్మూర్తిగారి పాతింటి ముందు ఆగగానే దిగిన హరి అనుమోలు ఆ ఇంటి వెనకున్న ఎర్రగంటి వరలక్ష్మిగారింటి ముందుకెళ్లి పేడకళ్లాపేస్తున్న ఆ మనిషి ముందు నిలబడి మంచీచెడ్డా మాటాడ్తా, "ఈవేళ దీప దిగుతుంది తెల్సా?" అన్నాడు.

"ఔనా!" అంటా చాలా ఇదైపోయిన వరలక్ష్మి అయితే, "తొందరగా పన్లన్నీ తెమిల్చేసుకోవాలి," అంటుంటే మా జనం ఒక్కొక్కళ్లూ దిగుతున్నారు. ఎప్పుడెళ్లేడో ఆళ్లింట్లోంచి నా దగ్గరకొచ్చిన తమ్ముడు

సత్యం, "ఈ ఎండల్లో ఆ కొబ్బరి చెట్లకిందెందుకూ, మధ్యాన్నం భోజనాలు వాళ్లింట్లో చెయ్యమంటంది ఆ వరలక్ష్మిగారు. వాళ్లింట్లో ఆవకాయ చాలా బాగుంటదంట," అంటున్నాడు.

మిషన్ కుడుతున్న ఆ సుందరం దగ్గరకొచ్చిన దయ ముదురు నీలంరంగు గుడ్డ తీసిస్తా, "నీకు పెళ్లి సూటు కుట్టు," అంది.

"సూటా! నాకెందుకు దయా?" అంటా కంగారు పడ్తున్నాడా సుందరం. అప్పుడే కంసాలి బ్రహ్మంగారి దగ్గర్నించి పట్టుకొచ్చేసిన మంగళసూత్రాల తాడు సుందరానికి చూపిస్తున్న నాగమణి, "బాగున్నయ్యా?" అంటుంటే బాంబు కాదు దానికంటే పెద్దదేదో పేలినట్టైందాడికి.

సుందరాన్నే కొంటెగా చూసుకుంటున్నా నాగమణి, "ఇదిగో దయా మాఘమాసంలో నా పెళ్లి," అంది. అది విన్న దయ ఇంకో సైడ్నుంచి ఆ సుందరాన్నే ఇష్టంగా చూసుకుంటా, "డిసెంబర్లో నా పెళ్లి," అంది.

ఇంక ఆ సుందరంగాడి అవస్థ ఇలాగలాగ లేదు.

"ఎల్లుండికల్లా కుట్టేసి తొడుక్కుని చూడు," అనా దయ అంటుంటే విన్న నాగమణి, "నువ్వు తొడుక్కుని చూడ్డమేంటీ?" అంది.

అయోమయంలో పడిపోయినా సుందరం ఇంకేం మాట్టాడ్తున్నాడో ఆడికే అర్థంగాటంలేదు. ఇంతలో, "సుందరం," అంటా పొలికేక.

చూస్తే వాళ్ల మధ్యలోకొచ్చేసిన నీలవేణి, "మార్గశిర మాసంలో మూఢం ఉందంట సుందరం," అంది.

ఇంకిక్కడ్నించా ముగ్గురాడోళ్లూ ఆ సుందరాన్నే కొంటెగా చూసుకుంటా ఆళ్ల భర్తగా ఊహించేసుకుంటా తెగ మాట్లాడేస్తుంటే మేటరెక్కడ బయట పడిపోద్దా అన్న ఆడి అవస్థ అలాగిలాగ లేదు.

స్క్రిప్టు మొత్తమ్మీద బెస్ట్ సీనిది. ఇలాంటివింకో రెండుంటే సినిమా ఇంకిలాగలాగుండదు అనుకుంటుండగా కారులోంచి దిగినా దీపని చూసి షాకైపోతున్న యూనిట్లో జనాలు నోటికొచ్చింది మాటాడేసు



కుంటున్నారు. "దీప కాదు పీపా," అంటున్నాడా హరి అనుమోలు.

షాకైపోతా వచ్చిన నిర్మాత రవికోషోర్‌గారు, "అదేంటండీ అలాగుంది? మేవెళ్లి అడ్వాన్సిచ్చినప్పుడు సన్నగా ఉందిగదా?" అన్నారు.

"అవును మెరుపుతీగలాగుంది," అన్నాడు సాయిబాబుగారు.

"ఈ దీపకి ఫేన్నవడంతో ఈవిడగారు దిగిపోతుం దని తెలిసినప్పట్నుంచీ అదోలాగైపోయిన నేను ఇప్పు డేదో లాగైపోతున్నాను," అన్నాడు తమ్ముడు సత్యం.

"ఇప్పుడేవన్నా చెయ్యడానికి మన బడ్జెట్ అడ్డొ స్తుంది గదా?" అనుకుంటా ఆ కుట్టుమిషనున్న అరుగు మీద కెళ్లేటప్పటికి మెట్లెక్కి పైకొస్తున్న దీప కట్టుకున్న ఆ తెల్లటి శిల్కు చీర కుచ్చెళ్లు కుప్పలా జారి పోయినియ్యి. గబాల్న కిందికొంగిన వై. విజయ వాటిని తిరిగి వేళ్లతో మడతెట్టి బొడ్డుకిందికి దోపేసింది.

సీన్ పేపర్‌తో వాళ్ల మధ్యలోకొచ్చిన భరణి కళ్లకి కట్టినట్టా సీను చెప్పి తెగ నవ్వించేశాడు.

దీపలావునింక మర్చిపోయి షూట్ మొదలెట్టిన మేం ఒకో షాటూ తీసుకుంటా వెళ్తుంటే చూస్తున్న ఆడోళ్ల నవ్వులూ మా ఇంప్రొవైజేషన్ మామూలే. లంచ్ బ్రేక్ టైమయ్యింది. వేన్లు ఆగున్న శివాలయం దగ్గర ఖాళీస్థలంలో కెళ్తుంటే, మేంమట్టుకు వరలక్ష్మిగారి ఆ పెద్ద తాటాకింటి చూరుకిందకి జేరేం.

మా కేరేజీలు విప్పి వడ్డిస్తున్నాడు ప్రొడక్షన్ కాంజీ వరం. ఈలోగా లోపల్నించి చిన్న ఆవకాయ జాడీ పట్టు కొచ్చినా వరలక్ష్మి, "మొగమాట పడకండి," అంటా వేస్తుందా ఆవకాయలో పిండిబద్ద.

ఓపక్కనుంచి ఆ వరాన్ని చూస్తూనే మాకు కాస్త దూరంగా రాచ ఉసిరి చెట్టుకింద తింటున్న భరణితో, "జతొజడ మీద జమజచ్చ...ఈ 'జ' భాష భలే కనిపెట్టావయ్యా," అన్నాడు హరి.

నిజాయితీగా నవ్వేసినా భరణి, "ముళ్లపూడి వెంకటరమణగారి 'క' భాషనుంచి లాక్కొచ్చిందిది. నా సొంతమేంగాదు. అంతా ఆ పెద్దాయన్ది," అంటా ఆయనకి దణ్ణం పెట్టుకున్నాడు.

వాళ్ల మాటలింటున్న నాకు, "అసలీ హాస్యం మీదకి మీకు మనసెలా మళ్లిందండీ?" అని జంధ్యా లని అడిగినప్పుడు ముళ్లపూడి రమణగారి సాహిత్యం చదివేక అని ఆయనన్న మాటలు గుర్తుకొచ్చినియ్యి.

ఆ దీప, మిగతావాళ్లతో అనుకున్న రెండు సీన్లూ అయిపోయేక దీప లావు అన్న గోల చాలావరకూ సద్దు మణిగింది మనసులో. సాయంత్రం తిరిగి రాజోలు వెళ్లి స్నానం అదీ కానిచ్చేక ఆ దీపతోనే రేపు తియ్య



బోయే సీన్లు, ఫైల్లోంచి తీసి చదూతుంటే అన్నీ సీరియస్ సీన్లే. ఫైలు మూసేసి కళ్లు మూసుకోబోతుంటే పరుపుమీద పడున్న ఆ నెల చతుర కనబడింది.

వెల్లకిలా పడుకునున్న నేను కుడిచెయ్యి బాగా లాగి దాన్ని అందుకుని తిరగేస్తున్నాను. పేరు గుర్తు లేదుగానీ అందులో ఒక కేరెక్టర్ పేరు నళినీ ఆంటీ. అదేదో సీను. తనకీ పోర్షను అద్దెకిచ్చినోళ్ల చిన్నపిల్ల కమల పరిగెట్టుకుంటా వచ్చి ఒగురుస్తుంది.

చూసిన నళిని, "ఏంటి కమలా?" అంది.

"నళినీ ఆంటీ నీకు ఫోనొచ్చింది," అనేటప్పటికి లేచి బయల్దేరిందా నళిని.

చదువుతున్నవాడ్నల్లా ఆగి పరుపుమీంచి పైకి లేచి కూర్చుని, 'నళినీ ఆంటీ నీకు ఫోనొచ్చింది,' అంటూ నాలుగుసార్లు అనుకుని ఆ చీకట్లోనే కల తిరుగుతుంటే మంచంకోడు దగ్గర ఇందాక ఆ మదన్ పెట్టిన నీళ్లమగ్గు కాలికి తగిలి పడ్డంతో వచ్చిన చప్పుడుకి పడుకున్న అతను కదిలేడు.

ఆ గదిలోనే కలతిరుగుతున్నాను. 'నళినీ ఆంటీ నీకు ఫోనొచ్చింది.' ఈ టైటిలు పెట్టుకుని ఒక సెక్స్ కామెడీ కథ ఆలోచిస్తే? ...సస్పెన్స్‌గానీ బ్లెండైతే ఇంకా బాగుంటుంది.

ఆలాపన దెబ్బతిన్నాక నా ఆలోచన్లేంటీ ఇలా పక్కతోవ పట్టేస్తున్నాయి? అంతా కామెడీ, శృంగారం, సస్పెన్సూ. హీరోయిన్లు కూడా ఎవరెవరో వచ్చేస్తున్నారు.

ఏంటిదీ? మంచికా చెడుకా? ఆర్సన్ వెల్స్ 'ది స్ట్రేంజర్', పీటర్ సెల్లర్స్ యాక్ట్ చేసిన 'ది రాంగ్ ఆర్మ్ ఆఫ్‌ది లా', 'మెరిల్ స్ట్రీప్', రాబర్ట్ డి నీరోల 'ఫాలింగ్ ఇన్ లవ్' ఇవన్నీ. తర్వాత అకిరా కురసోవా డైరెక్ట్ చేసిన 'ది ఇడియట్' అసలెలాంటి క్లాసిక్స్ చూసి ఏవనుకుని దిగేను?

ఒక్క సినిమా దెబ్బతినేటప్పటికి ఏంటీ ఇలా అయిపోతున్నాను?

నిజమే. ఏదో నోటొస్తం మాటలూ, పిచ్చి పిచ్చి కబుర్లతో పైకి కనిపించే నేను వేరే. లోపల నివసించే నేను వేరే. ఆ నేను బయటికి వద్దాం అనుకుంటాను తప్ప అదేంటో ఎప్పుడూ రాలేను. అది బలహీనతా? తత్వగుణమా? చేతగానితనమా? ఏమోగానీ, నా రాతలూ, తీతలూ వేరు. నా ప్రవర్తన వేరు.

లేచి నడుచుకుంటూ ఆ రాజోలు చీకటి వీధుల్లో తిరుగుతుంటే నా వెనకాలే ఏ చప్పుడూ చెయ్యని ఆ మదన్ ఆలోచిస్తా ఆ చీకట్లో నడుస్తుంటే నళినీ ఆంటీ నీకు ఫోనొచ్చింది టైటిల్‌కి కథ దొరికేసింది. బాగుంది. అయితే శృంగారం, సస్పెన్సు, కామెడీ.

నాకు తెలీకుండానే హుషారు పెరుగుతుంది లోపల. మెయిన్ రోడ్డుమీద కొచ్చి ఆ వెంకటరమణా థియేటర్ సైడు నడుస్తుంటే అప్పుడే రేచుక్క రెండో ఆట వదిలినట్టున్నారు. వస్తున్న జనంలో ఈ లేడీస్ టైలర్ ప్రొడ్యూసర్లు కూడా ఉన్నారు.

నన్ను చూసి పరుగెట్టుకుంటూ వచ్చిన తమ్ముడు సత్యం, "ఇదేంటండీ నిద్ర రావడంలేదా?... అన్నట్టు ఇవేళ సినిమాహాల్లో రాజేంద్రప్రసాదు టిక్కెట్టమ్మాడు తెల్సా? ఏదో సరదాకనుకోండీ..." అన్నాడు.

వెనక్కి తిరిగిన నాకు ఇందాక అనుకున్న ఆ, 'నళినీ ఆంటీ నీకు ఫోనొచ్చింది,' కథ తాలూకు అవుట్ లైన్ గుర్తుకొచ్చి మళ్లీ బాగుందనిపించింది.

*

రేపు కూడా ఈ దీపకి సంబంధించిన సీన్లు చేద్దాం సర్. ఆ తర్వాత సాంగ్ తియ్యాలి. అదీ సౌండ్ లేకుండా. ఎందుకంటే ఆ పాట ఇంకా రికార్డ్ కాలేదు.

అసలుకొస్తే ఆ తమ్ముడు సత్యంతోపాటు మిగతా అందరికీ ఆఖర్లో నాక్కూడా నచ్చిన పల్లవి ఒకటే ఉంది. చరణం కూడా కంపోజవ్వలేదు. అయితే మంచి గ్రూప్ సాంగ్. ముందే వచ్చేసిన డేన్స్ మేష్టర్ ఆనంద్‌గారూ, ఎప్పుడో వచ్చేసున్న డాన్స్ పద్మా ఇక్కడే ఉన్నారు.

ఆ పద్మని పిల్చి విషయం చెబితే, "డాన్సర్స్ లేకుండా దొరికిన లోకల్ ఆడోళ్లతో పాటెలాగ? అందులోకీ సౌండ్ లేకుండా పాట తియ్యడం ఎలాగ డైరెక్టరుగారండీ?" అంది.

మళ్లీ ఈ సినిమా షూటింగ్ పనిమీద ఈ ఊర్రావడం కుదరదు. బయల్దేరబోయేముందే అనుకున్నట్టు పాట తియ్యాలి. ఇప్పుడు టెన్షన్ పెంచుకుంటే కాదు పాట తియ్యాలి అంతే.

ముదునూరి అక్కిరాజుగారికి కబురుచేసి, "యంగ్ ఆడోళ్లు దొరుకుతారా రాజుగారూ?" అన్నాను.

నవ్వేసిన అక్కిరాజు, "యంగ్ అంటే చెప్పలేం. ఆడోళ్లు దొరుకుతారు తాటిపాకలో... మరెప్పటి క్కావాలో?" అన్నారు.

"ఎల్లుండికి."

"ఒకరోజు ముందు చెప్పేరుగదా ట్రై చేద్దాం," అంటా వెళ్లిపోయేరా అక్కిరాజుగారు.

పద్మని పిల్చి టూ ఫోర్ టెంపోలో ఉన్న విక్రమ్ తమిళ సినిమా పాట వినిపించి, "దీని టెంపోని ఓన్ చేసుకో," అన్నాను.

చాలాసేపు విన్న ఆ పద్మ, 'ఎయిట్ కౌంట్స్,' అంటా చెబుతూంటే, "ఇప్పుడుగాదు రేపు లొకేషన్లో విని అర్థం చేసుకోడానికి ట్రై చేస్తాను," అని పంపించేసేక ఆ రాత్రంతా ఇళయరాజా మ్యూజిక్ చేసిన విక్రమ్ సినిమాలో ఆ పాట వింటా కూర్చున్నాను. పాటకి ముందొచ్చే బాక్గ్రౌండు మ్యూజిక్ లేదు. దానికి బదులుగా కమలహాసన్ ఇంకో అమ్మాయీ కలిసి మాటాడుకున్న మాటలు 24 బార్స్ లెంగ్త్ ఉంది. దాని తర్వాత పాట అందుకుంటారు బాలుగారు.



రాత్రంతా ఆ పాట వింటానే ఉన్నాను. చతురస్ర గతి (ఆది తాళం). పాటని బాగా జీర్ణం చేసుకునే ప్రయత్నం చేస్తా తెల్లవారుఝామునే లేచి రెడీ అయిపోయి లొకేషన్కి బయల్దేరతా టెన్షన్ని దారి పక్కనే ఉన్న ఆ జగ్గంపేట కాలువలోకి తోసేసేను.

ఆ డాన్స్ పద్మని పక్కనే పెట్టుకున్నాక కన్నం పెట్టిన ఎర్రగుడ్డని ఆ రాజేంద్రప్రసాద్ ముఖం మీదేసి టపటపా కన్ను కొట్టమన్నాను. కొడ్తున్నాడు.

తెల్లవార్లూ విన్న పాట టెంపో గుర్తుకు రావడంతో కన్ను కొట్టే స్పీడు పెంచమన్నాను.

మరీ పెంచేశాడు.

తగ్గించమన్నాను.

ఈసారి అతను ఆ కన్నంలోంచి కొట్టే స్పీడు సింక్ అవుతుందనిపించడంతో, "స్టార్ట్ కెమెరా," చెప్పేను.

ఆ రాజేంద్రప్రసాద్ కుడ్తున్న ఎర్రగుడ్డ మొత్తం మిషను మీంచి కిందికి జారిపోయేక అదే రంగు గుడ్డ జాకెట్టు తొడుక్కున్న గౌరి ఆ కింది నుంచి పైకొచ్చింది.

సుందరం కుట్టిన ఎర్రటి ఆ జిగినీల జాకెట్టేసుకున్న జెమ్ మూవీస్ క్రేన్ ఎక్కించి 360 డిగ్రీస్లో ఉన్న ఆ వశిష్ట గోదావరి కోనసీమ అందాల్లో కలతిరుగుతుంది.

ఆ తర్వాత ఆ మానేపల్లి గ్రామమే కాకుండా ఈ పక్కనున్న నగరం, ఆ పక్కనున్న వాడ్రేవు పల్లెలో ఉన్న అందాల మధ్య ఆ గౌరి వేసుకున్న టైలర్ సుందరంగాడి జాకెట్టు గురించి ఆడపిల్లలు మాటాడుకోవడం.

ఇలా షాట్లు తీసుకుంటూ పోతుంటే ఆ లోకల్ జనాలకి సరే యూనిట్లో వాళ్లకి కూడా ఏమాత్రం అర్థం కాని పరిస్థితి.

ఆ చుట్టుపక్కల ఆడపిల్లలందరికీ తన స్టైల్లో సుందరం జాకెట్లు కుట్టడం, అవేసుకున్న వాళ్లని ఆ సుందరం మిషను అరుగుమీదికి ఆ బట్టల సత్యం తీసుకునొచ్చినప్పుడు వాళ్లలో ఎవరికన్నా ఆ కుడితొడ మీద పుట్టుమచ్చ ఉందా అని ఆ సుందరంగాడు వెతుక్కోడం.

అంతేకాకుండా పొద్దుటే పాచిపని చేసి, కళ్లాపు లేస్తున్న ఆడోళ్ల మధ్యకీ, చెంబులు పట్టుకునెళ్తున్నోళ్ల మధ్యలోకీ తిరుగుతా మచ్చగానీ ఉందా అని వెతుక్కోడం.

ఇలా ఆ డాన్సు పద్మ సాయంతో సౌండు లేకుండా రెండురోజులపాటు ఆ పాట షాట్లు తీసేక మరి మూడోరోజు ఆ నాగమణి, దయ, నీలవేణి కారెక్టర్లు ఎంటరయ్యాయా పాట రెండో చరణంలోకి. సంతలో గేదెలాగ ఆడోళ్ల మధ్య కల తిరిగేస్తున్న

సుందరానికి ఆ కోయదొరైన అడ్డతీగెల హనుమంతు, 'పద్మినీ జాతి స్త్రీ,' అని చెప్పింది తెగ గుర్తుకొచ్చేస్తుంది.

అలా మూడు రోజులపాటు ఆ మానేపల్లికి చుట్టుపక్కలూళ్లన్నీ కలతిరుగుతూ పాట లాగించేశామా?... కాదు. తీసేం.

*

ఊరిపెద్దయిన ఆ వెంకటరత్నం, మగోడెవడైనా సరే ఆ ఊళ్లో ఏ ఆడపిల్ల మీదన్నా కన్నేస్తే కన్నూ, చెయ్యేస్తే చెయ్యీ అడ్డంగా నరికేస్తాడు. అలాంటిదా ఊరికి కొత్తగా వచ్చిన కరణంగారి మేనల్లుడు కుమారి అనే ఆ అమ్మాయిని పాడుచేస్తే వాడి చెయ్యి నరికే సీను షూట్ చెయ్యడానికి రెడీగా ప్రిపేరవుతున్నాం.

"రమణ అనే ప్రొడక్షన్ మేనేజరు చెయ్యి నరికించుకునే ఆ కరణంగారి మేనల్లుడు వేషం వేస్తానంటన్నాడండి," అంటూ వచ్చాడా అసిస్టెంటు డైరెక్టరు వెంకటేశ్వరరావు.

"అతను సర్లేగానీ ఆడివల్ల పాడైపోయిన ఆ కుమారి వేషం ఎవరికతో వేయించాలా అని ఆలోచిస్తున్నాను," అన్నాను.

ఈలోగా హరి అనుమోలుతో మాట్లాడ్తున్న తమ్ముడు సత్యం ఆ వీధి చివర్లో వైలెట్ కలర్ గుడి వీధి చివరి మేడలోని సావిత్రి గురించి చెబుతుంటే నా పక్కకి చూసినా హరి, "రా ఆ నేరేడు చెట్టుకిందకెళ్లి మాటాడుకుందాం," అంటా లాక్కెళ్లి పోయాడా తమ్ముడ్ని.

పెద్దపెద్ద మీసాలూ, కళ్లకింద ఎర్రరంగూ ఆ వెంకటరత్నం గెటప్‌లో చాలా భయంకరంగా తయారైపోయి ఒక చేతిలో చాలా మెరిసే పొడుగాటి కత్తితో దిగినా ప్రదీప్‌శక్తి, "ఏరా... నా ప్రాణమైన ఈ చెల్లెల్ని పాడుచేస్తావా?" అన్న డైలాగుని ఆ వీధిలో జనాలంతా వినేలా తెగ ప్రాక్టీస్ చేసేసి స్పాట్‌లో కొచ్చేక (తన చిన్నప్పట్నించి ఫ్రెండైన) ఆ హరి అనుమోలు వేపు చూస్తా, "డైలాగ్ రెడీరా. నువ్వింక కెమెరా ఆన్ చేసుకోడమే లేటు," అన్నాడు.

"అలాగేలేగానీ నువ్వు డైలాగ్ ఆ అమ్మాయిని చూస్తూ చెప్పాలి," అంటా చూపించేను.




"అలాగే... లుక్కు మీరెక్కడిమ్మంటే అక్కడే ఇస్తాను," అంటా ఆ పక్కకి చూసినా ప్రదీప్‌శక్తి డైలాగ్ చెపుతున్నోడల్లా జనంలో ఒకమ్మాయిని చూసి చెప్పకుండా అలా ఆగిపోయేడు.

మాకందరికీ ఒకటే షాకు...

అడగడానికెళ్లినా మేనేజర్ స్వామిమీద తెగ చిరాకుపడిపోతున్న అక్కిరాజు, "పూటకోసారి ఆ పెదపట్నం రేవులో పడవలంటే ఏవన్నా ఎటకారంగా వుందా? ఒక్క బోడసకుర్రు రేవొక్కటేగాదు. దానవతలున్న గోగన్నమఠం, కడాఖర్లో వున్న ఓడలరేవుతో సరిపోదు. ఈ ఎడంపక్కనున్న గన్నవరం, అవసరమైతే మన రాజోలు రేవు దగ్గర క్కూడా కలతిరగాల్సొస్తుందా పడవల కోసం," అంటా అరుస్తున్నాడు.

నేను దగ్గరకెళ్లేటప్పటికి ఏదో కొంచెం కూలయ్యేడుగానీ చిరాకంతా ఆ ముఖంలో అలాగే వుంది.

నవ్వుతా ఆ అక్కిరాజుగారి భుజమ్మీద చెయ్యేస్తా, "అయితే, రేపు పెట్టేసుకోవాఁ షూటింగూ?" అన్నాను.

"రేపొక్క రోజూ చాలదండి బాబో. మూడు రోజులన్నా గావాలి టైము," అన్నాడు.

"సరే... ఎల్లుండి పెట్టేసుకుంటాం మరి" అన్నాను.

"అలాగేగానీ, ఆ ఒక్కరోజులోనే సినిమాలో ఉన్న ఆ పెదపట్నం రేవులో పడవల సీన్లు మొత్తం లాగించెయ్యగూడదా?"

"సరే అలాగే... అన్నట్టు వచ్చే అన్ని పడవలకీ తెరచాపలుండాలి మరి," అన్నాను.

"సరే," అంటా ఆ అక్కిరాజుగారలాగెళ్లాడో లేదో ఇలాగొచ్చేసిందా మూడోరోజు.

తన అసిస్టెంట్సయిన అమర్‌నాథ్‌నీ బాలకృష్ణనీ తీసుకుని ఆ వూళ్లోకెళ్లిన యాదు, అందరి ఇళ్లల్లోకి వెళ్లి తెచ్చిన ఇత్తడి బిందెల్ని అప్పుడే దిగిన ఆ తాటిపాక ఆడోళ్లందరికీ ఇచ్చేక మొదలైందా సీతారావుడ్ని బిందెల్తో చావబాదే సీను. దాని తర్వాత మొత్తం పడవలతో నిండిపోయినా రేవులో టైటిల్ షాట్స్ తియ్యడం మొదలెట్టేం.

"ఈ వూళ్లో ఇంక ఫోటోగ్రఫీ చెయ్యడం నా వల్లగాదు వెళ్లిపోతానంటా రేవులోకి పరుగెట్టుకుంటా వచ్చేసిన శవాల ఫోటోగ్రాఫర్ లింగాన్ని వెళ్లకుండా ఆపే ప్రయత్నాలు చేస్తున్నాడు ఆ సీతారావుడు. గానీ రేవులో ఆగబోయే లాంచీ ఎక్కడంకోసం డిస్పైడైపోయిన లింగం మరి వినడంలేదు.ఈలోగా దిగిపోయిన బట్టల సత్యం, "ఊరికేగానీ తియ్యమంటన్నావా వెయ్యి రూపాలిస్తామన్నాం గదా?" అన్నాడు.

"అన్నారుగానీ అర్ధణాబిళ్ల ఇవ్వలేదింకా. ఆ పిచ్చిముండ కొబ్బరిబొండంతో నా నడుం విరగ్గొట్టింది. మొన్న రాత్రి చీకట్లో ఫోటోలు తియ్యబోతే తేలు కుట్టింది. ఆ టైములో నా కాలికి బూటు ఉంది గాబట్టి సరిపోయింది. ఈ లెక్కనీ ఫోటోలన్నీ తీసేలోపల నా ఫోటోకి దండడిపోయేటట్టుంది," అనేడుస్తున్న ఆ లింగాన్ని నానా అవస్థలూ పడతా ఆపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ సీనయ్యేక యూనిట్ మానేపల్లికి షిఫ్టింగ్.




ఆ బట్టల సత్యంగాడు కుట్టమని ఇచ్చిన నీలం చొక్కాని ఆడోళ్ల మూడ్‌లో వున్న సుందరం జాకెట్లా కుట్టేసేడు. ఓ పక్కనించి షాట్ తీస్తూనే నవ్వేస్తున్న హరి, "ఈ సీనుకి థియేటర్లో మామూలుగా ఉండదు రియాక్షను," అంటున్నాడు.

మధ్యాహ్నం బ్రేకు టైములో ఆ వరలక్ష్మిగారి చూరుపాక కింద భోజనాలు. ఆవేళ బ్లూ కలర్ పల్చని సిల్కు చీర కట్టుకున్న వరం మా అందరికీ ఆవకాయ వేసి హరి అనుమోలుకి మట్టుకి మాగాయేస్తుంది.

మాతోపాటు తింటున్న ఆ యంగ్ ప్రొడ్యూసర్లతో పాటు కూర్చున్న సత్యంగారు, "ఇదేదో తాటాకిల్లు అనుకుంటాంగానీ ఈ వరంగారికి పదిహేనెకరాల మాగాణీ ఉందంట. ఊళ్లో బోల్డు పలుకుబడీ..." అన్నాడు.

తింటా ఆగిన హరి, "ఇదంతా మీకెలా తెల్సూ?" అన్నాడు.

పాడి అన్నంలో పెరుగేసుకుంటున్న తమ్ముడు సత్యం, "మాకిక్కడ పనేం ఉంది? పత్రిక రిపోర్టర్‌లాగ ఈవిడిచ్చే టీలు తాగుతా రకరకాల క్వశ్చిన్స్‌తో ఈ మనిషిని చావగొడ్తుంటే ఎనకాలున్న నాది అసిస్టెంటు పని," అన్నాడు.

ఈలోగా అక్కడికొచ్చిన అక్కిరాజు, "ఆమధ్యెప్పుడో సర్పంచిగా కూడా నిలబడదామనుకుంది," అంటా ఆ వరాన్ని చూస్తా, "కదా?" అన్నాడు.

నవ్వేసిన వరం, "అనుకున్న మాట నిజమేగానీ ఇంకా పనవ్వలేదులెండి," అంది.

"అవ్వద్దిలే. నువ్వు తల్చుకుంటే అదెంత పనీ," అంటా వెళ్లిపోతుంటే ఆపిన నేను, "రేపట్నుంచి బోల్డు పని మీతో," అన్నాను.

"ఏంటీ పనీ? ఇందాక పంపేసినా పడవల్ని మళ్లీ వెనక్కి లాక్కురావాలా ఏంటీ?"

"కాదండి బాబూ. ఈ చుట్టుపక్కల ఊళ్లన్నీ తిరిగి రేపు సినిమాలో వచ్చే టైటిల్ షాట్స్ తియ్యాలి," అన్నాను.

అదోలా మొఖం పెట్టి ఆ వరలక్ష్మిని చూసినా అక్కిరాజు, "ఏంటో! పుట్టేకా ఎవడూ అడగనియ్యన్నీ అడుగుతున్నాడీయన," అంటన్నాడు.

ఇంతలో వచ్చినా కాస్ట్యూమర్ రవి, "మీరు చెప్పిన ఆ నిక్కరు రెడీ చేశానండి," అన్నాడు.

"ట్రైలేద్దామా మరి?" అన్నాను.

"అందుకే మా అసిస్టెంటు అన్నవరంగాడికేసి తీసుకొచ్చాను," అంటా ఆడ్ని పిల్చేడు.

వచ్చిన ఆ నలభయ్యేళ్ల అన్నవరం తెల్లచొక్కా దానిమీద టక్ చేసిన నీలం నిక్కరూ వేసుకునొచ్చేడు.

అతన్నే చూస్తున్నాం. ఆ అన్నవరం నిక్కరు బెల్టుల్ని టప్‌మంటూ లాగడంతో ఆ నిక్కరులోపల మడతల గుడ్డ కిందకి దిగిపోవడంతో పాంటయి పోయిందది.

అది చూసిన అక్కిరాజు, "భలేగుందే! సినిమాలో ఎవరికేస్తున్నారూ?" అన్నాడు.

"రాజేంద్రప్రసాద్‌కి," అన్నాడు హరి.

"ఎందుకూ?"

"ఆ వెంకటరత్నం ఇంట్లో అద్దెకుంటున్న సుజాత దగ్గరకి చాలా ఒబ్బిడైన స్టూడెంటు కుర్రోళ్లాగ లోపలి కెళ్లినవెంటనే తాళ్లు లాగుతాడు. నిక్కరు పాంటయి పోద్ది," అన్నాను.

నవ్వేసిన అక్కిరాజు, "ఐడియా బాగుందిగాని బెల్టులు లాగిన వెంటనే పాంటు అవ్వడంలేదు మరి," అన్నాడు.

"ఔను బాగా చెప్పారు," అన్నాడా తమ్ముడు సత్యం.

"అప్పుడో పని చేద్దాం సార్," అన్నాడు రవి.

"ఏం చేద్దాం?"

"ఈ నిక్కరు ఫిల్టుల్లో రూపాయి కాయిన్స్ పేర్చి కుట్టేస్తాను. అప్పుడా బరువుకి పెట్టిన మడతలన్నీ విడిపోయి, స్పీడుగా కిందకి దిగిపోతాయి," అన్నాడు.

"బాగుంది నీ ఐడియా," అంటుంటే మధ్యలోకి దూరిన హరి అనుమోలు, "ఈ షాట్‌కి కెమెరాలో ఫ్రేమ్స్ కూడా తగ్గిద్దాం," అన్నాడు.



వాళ్లు చెప్పేదంతా బానేవుందనిపించిన నాకు బ్రేక్ టైమవ్వడంతో మరి లేచేను.

*

ఆ వేళ పొద్దుట మా కార్లో హరి అనుమోలూ, నేనూ, అక్కిరాజూ. మా వెనకాల మిగతా కార్లూ, వ్యాన్లు. బాగున్నచోట కారాపి ఆర్టిస్టుల్ని పిల్చి ఒక షాట్ తీసుకుని ముందుక్కదుల్తున్నాం. కొన్ని కొన్ని అసలా ర్టిస్టులు లేని షాట్లు.

మట్టపర్రు, కేశవదాసుపాలెం, చింతలమోరి, గొంది, దిండి, అప్పనరామునిలంక, టేకిశెట్టిపాలెం ఇలా రకరకాల వూళ్లా అక్కిరాజుగారు తిప్పుతుంటే కోనసీమ గ్రామాల్లో అందాలు మొత్తం మాకు కని పిస్తున్నాయి.

ఆ సఖినేటిపల్లి వూరి మైదానంలో ఎప్పటిదో పాత కాలంనాటి ఆ గుడి ఎర్రటి ఇటుకల్తో కట్టేసేరుగానీ, ఎందుకో సిమెంటు పనే చెయ్యలేదు. ముందు క్కదిలేం. పాతకాలంనాటి ఆ ఏడు అద్దాల మేడలూ ఒకే మోడల్లో వున్నాయి. ఆ ప్రాంతాల్లో మూగ మనసులు షూటింగ్ జరిగినప్పుడు ఒక మేడలో ఉందంట ఆనాటి అందాల జమున. ఆ వూరి చిన్ని వంతెన మీద చుడీదార్లేసుకున్న ఆడపిల్లలు సైకిళ్లమీద స్కూళ్లకెళ్తుంటే గేదెలు ఎదురొస్తున్నాయి. ఆ పెద్ద

మండువా లోగిలి. దాన్ని పంచుకున్న ఇద్దరన్న దమ్ముల్లో ఒకడు సగానికి పడగొట్టేసి గుమ్మాలూ, కిటికీలతో సైతం అన్నీ పట్టుకుపోతే మిగతా సగం ఇల్లూ అలాగే వుంది. అడిగింది ప్రతీదీ దొరికే ఆ కిరాణా కొట్టే ఆ పల్లెటూరి సూపర్ బజారనుకుంటాను. నలుగురు జనం ఉన్నారు. వరుసగా చిన్ని చిన్ని బంగళా పెంకుటిళ్ల వరుస. వాటి ముందునిం చెళ్తున్న సన్నటి కాలవ. కొందరు ఆడోళ్లైతే వాళ్లింటి ముందేసిన బండలమీద బట్టలు ఉతుక్కుంటున్నారు. ఇంకొంచెం ముందుకెళ్తే మలుపు తిరిగినా కాలవ పొలాల్లోంచెళ్లి పోయింది. ఇటుపక్క కొబ్బరితోటలో తాటాకిల్లు. దాని ముందు వేలాడగట్టిన రంగురంగుల బట్టలు బేక్‌లైట్‌లో మెరుస్తున్నాయి. దానిక్కాస్త దూరంలో తెల్ల కలవల్తో నిండిన ఆ చిన్న చెరువులో ఒకే ఒక్క బాతు. కారాపి చూస్తున్న మమ్మల్ని మాకెదురొస్తున్న గూడులేని ఒంటెద్దు బండోడు ఏం జరుగుతుందన్నట్టు చూస్తున్నాడు.


ఆ అందాలన్నీ చూస్తున్న నేను ఒక్క టైటిల్స్ బ్యాక్‌గ్రౌండ్ కోసమే కాకుండా సినిమాలో అవసరమైన చోట వాడదామని కొన్ని షాట్లు తీస్తున్నానుగానీ ఫిల్మ్ పొదుపు చెయ్యాలన్న మాట గుర్తొచ్చి ఆగిపోతున్నాను.

"మొత్తానికి ఈ కోనసీమ అందాలన్నీ చూపిస్తు న్నందుకు చాలా థ్యాంక్స్ రాజుగారూ," అన్నాడు హరి అనుమోలు.

"నేను కోనసీమే చూపించగలను. రాయలసీమ ఎలా చూపించగల్ను జెప్పండి," అని అక్కిరాజం టుంటే నవ్వేసిన హరి, "మీ గోదారోళ్లకి ఎటకారం ఎక్కువండి బాబూ," అన్నాడు.

ఇప్పుడు నవ్విన అక్కిరాజు, "ఎటకారంతోపాటు మమకారం కూడా ఉంటదండోయ్ మాకు. కావా లంటే మా జిల్లా మనిషే ఈ పసలపూడి వంశీ గార్నడ గండి చెప్తాడు," అన్నాడు.

ముందుకెళ్లిన మా కారు అలా సఖినేటిపల్లి లాకుపేట వేపెళ్తుంటే, "ఇది గాదుగానండీ హరిగారూ! రేపొచ్చే పున్నమినాడు రాత్రి సోంపల్లి రేవులో పడవెక్కిన మనం ఆ వెన్నెల్లో గోదారి నడిమధ్యలో వున్న రాజోలు లంక దాటి అవతల పక్కున్న దొడ్డిపట్ల సైడెళ్తుంటే మరి మామూలుగా వుండదండి," అంటా చెప్పుకుంటా పోతుంటే అతని మాటల్లోనే వెన్నెల్లో గోదావరీ, ఆ గోదాట్లో పడవ ప్రయాణం కనిపిస్తున్నాయి మాకు. 'వచ్చే పౌర్ణమినాటికీ షెడ్యూలవ్వకుండా ఉంటే మర్చి పోకుండా వెళ్లాలా పక్కకి,' అనేసుకున్నాం.



బ్రాహ్మలవీధి దాటి వెళ్లిపోతున్న సుందరం, 'ఎన్ని అడ్డంకులొచ్చినా సరే సుజాతని పెళ్లి చేసుకుని తీరతాను,' అనుకుంటున్నాడు.

కొండూరోరి తోట పక్కనించొస్తున్న నాగమణి, "ఆ సుందరానికి ఎన్ని పన్లున్నా సరే ఇవేళ గుళ్లో వెయ్యి ప్రదక్షిణాలు చేయించి తీరతాను. సుందరం నా కాబోయే భర్త. నా సుందరం నా సుందరం," అంటూ తెగ ఇదైపోతా ఆ బ్రాహ్మలవీధి దాటుతున్న సుందరాన్ని లటక్‌మని పట్టేసుకుని తనకూడా లాక్కుపోయి గుడి చుట్టూ ప్రదక్షిణాలు చెయ్యాలంటుంది.

అటుపక్క సుజాత దగ్గరకెళ్లడానికి టైమవ్వడంతో తెగ కంగారుపడిపోతున్నా సుందరం రెక్కట్టుకుని చెరువులో ముంచేసి వెయ్యి ప్రదక్షిణాలు చేయించడం మొదలెట్టింది.

మండిపోతున్న మే ఎండల్లో చెరువులో నిండా మునిగాక ఆ తడి బట్టల్తో పడుకుని గుడి చుట్టూ దొర్లు కుంటూ ప్రదక్షిణలు చేసే సీను తియ్యడవయ్యేకా పక్కకి పరుగెట్టుకుంటూ వెళ్లిన రాజేంద్రప్రసాద్ చాలా పెద్ద వాంతి చేసుకున్నాడు.

అది చూసి కంగారుపడిపోయిన నేను, "అయ్యయ్యో," అంటుంటే మిగతా జనమొచ్చేరు.

నీళ్లతో మూతి కడుక్కున్న ఆ ప్రసాదు, "ఏం పర్లేదు సీను అయిపోయింది గదా?" అన్నాడు.

"ఈ సీను అయ్యిందిగానీ మధ్యాహ్నంనించి ఇదే టైపు సీను ఇంకోటుంది," అన్నాను.

"అవునా?" అంటూ కంగారుపడ్డ ఆ రాజేంద్ర ప్రసాదు, "పర్లేదు చేసేస్తాను," అన్నాడు.

"అది రేపు పెట్టుకుందాంలే," అంటూ అసి స్టెంట్స్‌ని పిల్చి, "నాగమణి స్నానం చేస్తుంటే ధమ్ ఫోటో తీసే సీను మధ్యాహ్నంనించి," అన్నాను.

ఇదే వూళ్లో ఆరుమిల్లి రంగారావుగారింటి వెనక షూటింగ్. ఎండిన కొబ్బరాకుల్తో స్నానాల దడి కట్ట మంటూ ఆర్ట్ డైరెక్టర్ యాదుకి చెప్పేక ఆ ఇంటికి బయల్దేరేం.

నాగమణి దడిలో స్నానం చేస్తుండగా వచ్చిన సుందరం ఇవేళ నా పుట్టినరోజు అని అబద్ధమాడే టప్పటికి తలంటడం మొదలెట్టిందాడికి.

ఆ పనిలో ఉన్న ఆ మనిషి కుడితొడ మీద పుట్టుమచ్చ వుందా లేదా అనుకుంటూ చూసే ప్రయత్నం చేస్తున్నాడా సుందరం. ఈలోగా ఇంటి పైకెక్కేసినా శవాల ఫోటోగ్రాఫరు లింగం ఫోటో తియ్యబోతుండగా ఆడి కాలికిందున్న పెంకుజారిన చప్పుడికి, "ఎవరూ?" అంటూ తలెత్తింది.

అక్కడిదాకా సీను విన్న లింగం, "తర్వాత?" అన్నాడు.

"ఆ నాగమణి చేసిన హడావుడికి ఆ ఇంటి పై నున్న నువ్వు జరజరమంటూ జారి కింద పడిపోవాలి," అన్నాను.

"నిజంగా పడిపోవాలా ట్రిక్కు షాటేవన్నా తీస్తారా?" అన్నాడు.

"నిజంగా పడిపోతేనే రియలిస్టిగ్గా ఉంటది," అన్నాను.

సరే ట్రై చేస్తానంటూ ఆ ఇంటి పైకెక్కేసినా లింగం వేషమేస్తున్న ధమ్ నిజంగానే పడిపోయి రుబ్బురోలు లాగ దొర్లుకుంటూ పోయేడు.

కెమెరా పాయింట్లోంచి చూస్తున్న హరి, "భలేగా పడ్డాడు," అంటూ నవ్వేస్తా వుంటే మిగతా జనం కూడా నవ్వేస్తున్నారు.

*

'సినిమాలో ఈ పడ్డాలూ, కొట్టడాలూ ఎక్కువయి పోతున్నాయా,' అనిపించిన నాకు ఇంకెవరితోనూ చర్చించకుండా కళ్లు మూసుకుంటే బాపుగారు గుర్తు కొచ్చేరు. ఆయన స్టూడియోలోకి ఎంటరవుతా కుడి పక్క గోడవైపు చూస్తే, ట్వెంటి ఇంటు థర్టీ సైజు లారెన్ అండ్ హార్డీ పోస్టర్ కనిపిస్తుంది. వాళ్లు చేసే శ్లాబ్ స్టిక్ కామెడీ అంటే ఆయనకి చాలా ఇష్టం. ఇంక నా విషయానికొస్తే ఆర్టిస్టు నార్మన్ విజ్‌డమ్, అతని ఫేమస్ ఫిల్మ్ 'ఎర్లీ బర్డ్' గుర్తొచ్చింది. వాళ్లంతా చేసిన ఆ శ్లాబ్ స్టిక్ కామెడీ గుర్తు చేసుకుంటుంటే నేను చేస్తున్నది తప్పేంకాదు అనిపించింది. అసలు రేపు జనం నవ్వేది దీనికే అని కూడా అనిపించడంతోపాటు ఏదైనాసరే శృతి మించకూడదు అని కూడా అనిపించింది.

*

వెళ్తున్న ఆ సుందరాన్ని చూసిన నాగమణి, "నీతో చాలా ముఖ్యమైందోటి చెప్పాలి సుందరం," అంది.

'అమ్మో! ఇప్పుడు పట్టుకుంటే వదల్దిది,' అనుకున్న సుందరం మరి గేలాపెత్తుతా వుంటే వెనకాలే ఆ నాగమణి.

ఒకళ్లెనకాలొకళ్లు అలా పడతా లేస్తూ పరుగులెడుతూ తెరచాప పడవెళ్తున్న ఆ కాలవగట్టుమీద కొచ్చేసేరు.

ఇంక లాభంలేదనుకున్న సుందరం కొమ్మల్లేని ఆ తుమ్మచెట్టెక్కేస్తే ఆగి చూసినా నాగమణి పెద్ద మట్టిబెడ్డ తీసుకుని గురిచూసి ఆడి నడుంకి తగిలేలా విసిరింది.

అంతే- "అమ్మో" అంటా అరుస్తా ఆ సుందరం కిందపడ్డం, "హాయమ్మ హాయమ్మ హాయమ్మా..." అంటా నాగమణి పాటందుకోడం జరిగిపోయినియ్యి.

కట్ చెప్పింతర్వాత ఎండకి కాలిపోతున్న ఆ మట్టిలో పడున్న ఆ రాజేంద్రప్రసాదు చాలా నీరసంగా లేస్తుంటే చూసిన నేను అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావుని పిల్చి, "ఏమైందితనికి?... ఒంట్లో బాగోలేదా?" అన్నాను.

"ఒకటి జరిగిందిలెండి... రాజోలెళ్లేకా మీరుండే ఇంటికొచ్చి చెపుతాను," అన్నాడు.

'కారెక్కిన నేను ఏవయ్యుంటదీ?' అనుకుంటుండగా కదిలినా కారు వాడ్రేవులపల్లి దాటేక కనిపించినా చిన్ని దూళ్లపాక మీదకి పాకిన పచ్చటి ఆనబపాదు, దానికి కాసి పెరిగిన రెండు ఆనబకాయలు, పాక ముందు మేస్తున్న ఆ నాలుగు దూడలకు దూరంగా రాటకి జేరగిలబడి కూర్చున్న ఆ ముసలి మనిషి.

అతన్ని చూస్తుంటే మళ్లీ నీరసంగా లేచిన రాజేంద్రప్రసాద్ గుర్తుకొచ్చేడు.

'ఇన్నాళ్లనించీ నేనసలు చూళ్లేదు. అసలేవయ్యుంటదా ప్రసాదుకి?'

జగ్గన్నపేట మలుపు తిరిగిన కారు మొన్న మేం షూటింగ్ చేసిన వంతెన దాటుతుంటే కఱ్ఱ పట్టుకుని దానిమీంచి నడుచుకుంటూ వస్తున్న ఆ ముసలి ఆడమనిషి కనిపించింది.

ఆ మనిషినే చూస్తున్న నాకా ప్రసాదు గుర్తొచ్చాడు. ఏదో అయ్యింది మొత్తానికి.

అసలేవయ్యుంటదీ? అనుకుంటా కళ్లు మూసుకున్న కాసేపటికి రాజోలొచ్చేసిన కారు నేనుంటున్న ఇంటి ముందాగింది.

దిగిన నేను ముఖం కడుక్కుని బట్టలు మార్చుకున్నాకా ఆ వెంకటేశ్వర్రావు కోసం చూస్తన్నాను.

చీకటి పడింది... ఎనిమిది దాటింది. అప్పుడొచ్చినా వెంకటేశ్వర్రావుని చేసిన లేటుకి తిట్టి, "అసలేవయిందా ప్రసాదుకి?" అన్నాను.

"పెద్ద సీరియస్ మేటరేంగాదులెండి. ప్రొడ్యూసర్లతో గొడవైతే కంపెనీలో ఫుడ్ తినడం మానేసి ఒట్టి కొబ్బరిబొండాలు తాగి పనిచేస్తన్నాడు. నిన్న డబ్బులైపోయినియ్యి అంటే రెండొందలు పట్టుకెళ్లిచ్చేన్నేను," అన్నాడు.

'అసలు తినకుండా ఎన్నాళ్లుంటాడు?' అనుకున్న నేను అతనుంటున్న ఇంటికి బయల్దేరేను.

తీరా వెళ్లి చూస్తే ఆ ప్రొడ్యూసర్లు ముగ్గురూ, ఈ ప్రసాదూ కలిసి పార్టీ చేసుకుంటున్నారు.

'హమ్మయ్య! కలిసిపోయేరన్నమాట,' అనుకుంటా వెనక్కి తిరిగి రూమ్‌కొస్తే ఒక లెటర్ పట్టుకుని నా దగ్గరకొచ్చినా మదన్, "ఇప్పుడే ఆ డాక్టర్‌గారి మనిషొచ్చి ఇచ్చి వెళ్లాడు," అన్నాడు.

చింపి చదవడం మొదలెట్టేను. వచ్చీరాని తెలుగు అక్షరాలు. బోల్డన్ని వ్యాకరణ దోషాలు.

"నేను ఇంగ్లీష్ మీడియం కదా? ఇక్కడి పరిస్థితులు సరిగా లేక ఐదంటే ఐదు నిమిషాల్లో రాశాను. నా వార్నింగ్ ఒకటి ఉంది చదవండి...

"మనం ఎప్పటికన్నా కలుస్తాం అని మీరు కూడా కలుస్తాం అని గట్టిగా అంటే నేను చాలా ధైర్యంగా ఉంటాను. తల్లి మినుములూరు మాడుగులమ్మ పాదాల మీద ఒట్టేసి ఒక రహస్యం చెపుతున్నాను మీకు. అది మిమ్మల్ని బెదిరించడానికో, భయపెట్టడానికో కాదు. మరైతే చదవండి."

చదువుతుంటే డ్యాన్స్ శ్రీపద్మా, రేపు సాంగ్ డ్రస్సుల్తో క్యాస్టూమ్స్ రవీ, తియ్యబోయే ఆ సాంగ్ డ్రస్



వేసుకున్న ఒక డ్యాన్సరూ దిగిపోయేటప్పటికి ఉత్తరం మడతపెట్టి, ఆ కవర్లో పెట్టేసిన నేను లేచి నిలబడ్డాను.

"ప్రతి డ్రస్‌కి కుడి తొడ దగ్గర పెద్ద హోల్ పెట్టా లన్నారంట," అన్నాడు రవి.

"ఔను. అది పాట చివర్లో మట్టుకే వస్తుంది," అన్నాను.

"మరప్పుడేం చెయ్యమంటారూ? మిషన్లూ, వర్కర్స్‌ని లొకేషన్‌కి తీసుకొచ్చెయ్యమంటారా? మీరు రెండు మూడు గంటల ముందు చెబితే ఆ హోల్స్ పెట్టేసి కుట్టేస్తాను," అన్నాడు.

కన్నం ఎలా పెట్టి కుట్టాలో చెపుతుంటే, "అది ఒక డ్రస్‌కి చేయించాను," అని పద్మ అంటే మడతెట్టి పట్టుకొచ్చిన ఆ డ్రెస్ విప్పి చూపించేడు రవి.

చూసి చెప్పాల్సిన మార్పులు చెప్పేను. ఇంతలో ప్రొడ్యూసర్లతో పాటొచ్చిన కెమెరామెన్ హరి అనుమోలు, "రేపు సాంగ్ సీక్వెన్స్ ఏంటీ?" అన్నాడు.

